



# సైకతవేదిక

## కలపర్తి సత్యం

**విసురుగా లేచిన ఓ సముద్రపు శిల ఆ సైకత వేదికను తాకాలని పరుగున వచ్చి ఓసారి దాన్ని స్పృశించి తిరిగి వెనక్కువెళ్ళింది. తాను ఎన్నో నదులతో సంగమించింది కానీ ఆ సైకత వేదిక మీద పవళించే ఆ జంట సంగమం రతీమన్మథులకే పాఠాలు చెబుతున్నట్లుగా ఉంటుంది. అందుకే ఆ జంట రాక కోసం ఒళ్ళంతా శిలలు చేసుకొని ఎదురు చూస్తోంది సముద్రం. ఆ జంటలోని ఆమె పేరు ప్రభ.**

సాయంత్రం ఆరుగంటలైంది. పల్లెటూరు కావడంతో గబగబా తమ పనులు ముగించుకొని ఇళ్ళకు చేరుతున్నారు పొలం పనులు చేసుకొనేవాళ్ళు. పశువులు ఇళ్ళకు తిరుగు ముఖం పట్టాయి. శ్రీ వేణుగోపాలస్వామి గుళ్ళో వున్న మైకు లోంచి జివ్వుమంది జీవనం రివ్వుమంది యవ్వనం ఇస్తినమ్మ వాయనం పుచ్చుకొంటి వాయనం ఇచ్చి పుచ్చుకోవడమే శోభనం అనే పాట బాలు గొంతులోంచి గమ్మత్తుగా వస్తోంది.

ఆ పాట వింటూ గోరింటాకుతో పండిన తన చేతిని కాళ్ళను చూసుకొంటున్న ప్రభకు ఆ పాటలోని అర్థం అర్థమవ్వగానే ఒంట్లో నుంచి వెచ్చని సెగలు వచ్చాయి.

"బంగారు రంగులో మెరిసిపోయే నీకు ఆ పాదాలకు చేతులకు గోరింటాకు ఎంత బాగుంటుందో తెలుసా? ఈసారి మళ్ళీ మనం కలిసే రోజుకు నువ్వు గోరింటాకు పెట్టుకొని కనిపించాలి. పండిన నీ చేతలను కాళ్ళను నే ముద్దాడాలి. ఏమీ చేయకుండానే ఎర్రబడ్డ నీ పెదాలలోని అమృతాన్ని జుర్రాలి. ఆ తర్వాత నీ..."అనబోతున్న అతని నోటికి ఆమె అరచేయి అడ్డం పెట్టింది సిగ్గుగా. ఆ చేతిమీద ముద్దు పెట్టాడు చంద్రం.

ఆ సంఘటన గుర్తొచ్చి మరోసారి నవ్వుకుంది. ఇంకెంత మరో మూడు గంటలు ఆ విరహం. కరెక్ట్‌గా తొమ్మిది గంటలయ్యేసరికి సైకత వేదిక మీద తన చంద్రం ఒళ్ళో ఉంటుంది. అవునూ ఇంతకూ నిద్ర మాత్రలు ఇంకెన్ని ఉన్నాయో అనుకుంటూ లేచి వెళ్ళి తన బెడ్ రూంలో ఉన్న ట్రంక్ పెట్టె తెరచి బట్టల అడుగునున్న సీసాను తీసింది. కరెక్ట్‌గా ఎనిమిది వున్నాయి. చంద్రాన్ని మళ్ళీ నిద్ర మాత్రలు తెమ్మని చెప్పాలి. లేకపోతే అతన్ని కలవడం కష్టం అనుకుంది.

"ప్రభా పొయ్యి మీద అన్నం పెట్టాను. చూస్తూ ఉండు. నేవెళ్ళి బావి దగ్గర మంచి నీళ్ళు తీసుకువస్తాను" అంటూ వచ్చింది రాధమ్మ. "మీ తాతయ్య వచ్చే టైం అయింది. ఇద్దరికీ అన్నం పెడతాను" అందావిడ.

"నేవెళతాలే అమ్మమ్మా!" ఆమె చేతి లోంచి బిందె తీసుకోబోతూ అంది ప్రభ.

"నువ్వు మోయలేవులే నే వెళతాగా" అంటూ మనవరాలి బుగ్గలు పిండి చెప్పిందావిడ.

నవ్వుకొంటూ వంటింటి వైపు నడిచింది ప్రభ. తల్లీదండ్రీ లేని ప్రభను రాధమ్మ ఆమె భర్త గోపాలం పెంచి పెద్ద చేశారు. ఇద్దరూ ప్రభకు ఏ చిన్న పనీ చెప్పరు. ఆమె ఎక్కడ కందిపోతుందో నన్నట్లుగా పెంచారు. అమ్మమ్మ తాతయ్య అంటే వల్లమాలిన ప్రేమ అభిమానం ప్రభకు.


* * *

రాత్రి ఎనిమిది గంటలయింది.

ప్రభ అంతకు ముందే స్నానం చేసింది. తల నిండా మల్లెలు తురుమింది. చంద్రానికి ఇష్టమైన పసుపు రంగు చీర కట్టసాగింది.

"బంగారు రంగులో మెరిసిపోయే నీకు ఈ పసుపు చీర మరింత బాగుంది. నిన్నీ చీరలో చూస్తుంటే నా కౌగిట్లో పిండి పిండి ముద్ద చేసి మింగేయాలనిపిస్తోంది" పళ్ళు బిగపట్టి కళ్ళలో కోర్కె నింపుకొని అతననే మాటలు గుర్తుకొచ్చి నవ్వుకుంది. అతన్ని చూడబోతున్నానన్న ఆనందం సిగ్గు తనను చూడగానే అతను చేసే అల్లరి గుర్తుకొచ్చాయో ఏమో ఆమె చేతివేళ్ళు సన్నగా కంపించసాగాయి. దాంతో చీర కుచ్చిళ్ళు సరిగ్గా కుదరడం లేదు. చేతిలో నుంచి జారిపోసాగాయి.

అన్నం తింటోందన్నమాటేగాని ఆమె ఆలోచనలన్నీ చంద్రం చుట్టూ తిరుగుతూనే ఉన్నాయి. కిందటిసారి సైకతవేదిక దగ్గర కలిసినప్పుడు జరిగిన సంభాషణ గుర్తుకొచ్చింది.





## నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్ 'ఆహానగర్ కాలనీ'

ప్రముఖ రచయిత్రి సూరేపల్లి విజయ విభిన్నమైన కథాంశాలతో రచనలు చేయడంలో చేయి తిరిగిన రచయిత్రి. హాస్యానికి ప్రాధాన్యతనిస్తూ సాగే నవల 'ఆహానగర్ కాలనీ'.

కామెడీ రచనలు చేయడం కత్తిమీద సాములాంటి విద్య. కథాంశం ఎంపిక, పాత్రల చిత్రీకరణ సమయోచితంగా హాస్య ప్రధానంగా సాగాలి.

'వార్త' దినపత్రికలో సీరియల్‌గా వచ్చిన 'ఆహానగర్ కాలనీ' పేరులోనే ఆహ్లాదం వుంది. ఇందులోని పాత్రలు మనచుట్టూ వున్నట్టే కనిపిస్తూ మనకు తెలిసిన సంఘటనలను హాస్య సన్నివేశాల మాలగా కూర్చి మనకు వినోదం అందిస్తాయి. సాకేత్ అనే రచయిత అందరూ విచిత్రంగా చెప్పుకునే 'ఆహానగర్ కాలనీ' గురించి పరిశోధించడానికి అక్కడికెళ్ళినప్పుడు, అక్కడి మనుష్యుల విచిత్ర ప్రవర్తన, వింత సంఘటనలు అతడ్ని




నిశ్చేష్టపరుస్తాయి. పావలాకు ఇడ్లీ, పాతిక రూపాయలకే ఇల్లు అద్దెకు దొరకడం వృద్ధ ప్రేమికులు, పొడుగువాళ్ళు, పొట్టివాళ్ళు.. అద్దెకట్టని పోలీస్ స్టేషన్ వంటి వింత వింత అనుభూతులను మనముందుంచి నవ్విస్తాయి. అక్కడి మనుష్యులు రివర్స్‌లో మార్నింగ్ వాక్ చేస్తారు. అద్దె ఇళ్ళలో మెట్లను ఉపయోగించకుండా తాళ్ళను ఉపయోగిస్తారు. ఇంటికి తాళాలుండవు. సెక్స్ టాక్స్ అక్కడి ప్రత్యేకత.

ఇలా ఆద్యంతం నవ్వులతో ఆహ్లాదకరంగా సాగే రచన ఆహానగర్ కాలనీ.

మహానటులు అక్కినేని, రంగనాథ్, బాబు మోహన్‌లాంటి సుప్రసిద్ధ నటులు ఈ నవల గురించి అభినందన వాక్యాలు పలకడం ఆహానగర్ నవల ప్రత్యేకతను తెలియపర్చుతుంది.

ఇటీవలే లండన్ వెళ్ళొచ్చిన ఈ నవలా రచయిత్రి ఈ నవలను మహాకవి షేక్స్పియర్‌కు నివాళిగా అందించడం విశేషమైతే షేక్స్పియర్ జన్మస్థలి ఫోటోను నవల ముఖచిత్రంగా వేయడం గొప్ప ఔచిత్యంగా కనిపిస్తుంది.

ఈ నవలతోపాటు ఇతర నవలా పరిచయాలు రచయిత్రి ఇంటర్వ్యూ బోనస్ అన్నీ కలిపి ఈ నవల వెల రూ. 60/-

**ప్రతులకు** : నవల పబ్లికేషన్స్, 12-13-224, స్ట్రీట్ నెం.16, తార్నాక, సికింద్రాబాద్ 500 017.
ఫోన్ నెం.040-27000032

**- నారాయణ. జె.**

"ఏమిటి చంద్రా బాగా నీరసంగా కనిపిస్తున్నావ్?" అడిగింది ప్రభ, అతని భుజానికి వేళాడుతున్న బ్యాగ్‌ని కిందపెడుతూ.

"ఆఫీస్‌లో కొంచెం వర్క్ ఎక్కువైందిలే. అందుకని నువ్వే ఇవాళ సాయం చెయ్యాలి" చెప్పాడు చంద్రం.

"అంటే?"

"అంటే ఏముంది? ముదుపళని రాధికా స్వాంతనంలో రాసిన పురుషాయితం"

"పురుషాయితం అంటే?"

"ఏంటీ? పురుషాయితం అంటే తెలియదా? హవ్వ! ఓ తెలుగు మాస్టారి కూతురివి. ఓ తెలుగు పండితుడి మనవరాలివి. అది తెలియదా?"

"నిజంగానే తెలియదు."

"అయితే నువ్వీ పుస్తకం చదవాల్సిందే" అంటూ బ్యాగ్‌లో నుంచి ముదుపళని రాధికా స్వాంతనం పుస్తకం తీసి ఆమెకిచ్చి చదువు" అన్నాడు ఓ పేజీ తెరచి చూపిస్తూ.

ఆ పేరా చదివిన ఆమె ఒంట్లో సన్నటి వెచ్చటి సెగలు. బుగ్గల్లో మందారాలు. కళ్ళు ఎరుపెక్కాయి.

"ఏంటి రెడీనా?" అడిగాడు కొంటెగా కన్ను గీటి నవ్వుతూ.

"ఛీ పాడు మాటలు నువ్వూనూ" అంటూ మోకాళ్ళ మీద లేచి అతని గుండెల మీద పిడికిలి బిగించి కొట్టింది. అతను వెనక్కి పడిపోతూ ఆమెను పట్టుకొన్నాడు.

"ఇదే ఉరుషాయితం అంటే" అన్నాడు తన మీద ఉన్న ఆమెను పెదవులపై చుంబిస్తూ.

"అదేమిటే పిల్లా! పులుసులో మజ్జిగ పోసుకొంటున్నావ్?" అని రాధమ్మ అరచిన అరుపుకి చటుక్కున స్పృహలో కొచ్చింది ప్రభ.

అప్పుడు చూసుకొంది కంచంలోకి. నిజమే ఆలోచనల్లో పడి పులుసులో మజ్జిగ పోసుకుంది. తన పరధ్యానానికి నవ్వుకొంది. "నాకు ఆకలిగా లేదు. మీరు తినండి" అంటూ చేయి కడుక్కుంది. భార్యా భర్తలిద్దరూ ముసిముసిగా నవ్వుకున్నారు.

* * *

పడుకోబోయే ముందు రాధమ్మ గోపాలంలకు పాలు తాగి పడుకోవడం అలవాటు. వాళ్ళకు పాలు కలిపే ప్రయత్నంలోనే ఉంది ప్రభ. పాలల్లో పంచదార వేశాక అటూ ఇటూ చూసింది. తననెవరూ గమనించడం లేదని అర్థమయ్యాక జాకెట్లో దాచుకొన్న స్లీపింగ్ పిల్స్ బాటిల్ తెరచి రెండు టాబ్లెట్లు తీసి చెరో గ్లాసులో వేసి అవి కరిగేదాకా స్పూన్‌తో తిప్పింది. బాటిల్‌ను యధాస్థానంలో పెట్టి బయటకు వచ్చి ఆరు బయట పడుకొన్న వాళ్ళిద్దరికీ ఇచ్చింది. పాలను తాగిన వాళ్ళిద్దరూ పావుగంటలో మంచి నిద్రలోకి జారుకున్నారు.

వారిద్దరూ నిద్రలోకి జారుకున్న విషయం తెలియగానే తలుపులకు తాళాలు వేసి ఎవరి కంటా పడకుండా చెట్ల నీడన నడుస్తూ ఊరి చివరి సముద్రం దగ్గరున్న సైకత వేదిక వద్దకెళ్ళి కూర్చుంది. సముద్రానికి కాస్త దూరంగా ఇసుక ఎత్తుగా మేట వేసింది. దానికి చంద్రం పెట్టిన పేరే సైకతవేదిక. అదే వారిద్దరి కలయికకూ పూలపాన్పు. పౌర్ణమి కావడంతో వాతావరణం హాయిగా వుంది.

"హలో! చాలాసేపయ్యిందా వచ్చి?" అడుగుతూ ఆమె ప్రక్కన కూర్చున్నాడు చంద్రం.

"లేదు. ఇప్పుడే..." అంటూ అతనికి దగ్గరగా జరిగింది.

ఆమెను గుండెలకానించుకుంటూ "ఇవాళెంత అందంగా ఉన్నావో తెలుసా?" అంటూ ఆమె పెదాల్ని తన పెదాల్తో బంధించాడు. ఆ స్పర్శతో ఆమె తనువంతా విద్యుల్లతలు పాకిన అనుభూతి. ఇక ఆగలేనట్లు ఈ విరహాన్ని భరిం

**(మిగతా 26 వ పేజీలో చూడండి)**

చలేనన్నట్లు మరింత గాఢంగా కౌగిలించు కొంది. ఒక నిముషం పాటు ముద్దులు, కౌగిలింతలతో గడిపిన ఆ జంటకు తమ బట్టలు తమ నుంచి ఎప్పుడు వేరు పడ్డాయో తెలియదు. ఏదో రహస్యాన్ని శోధిస్తున్నట్లు అతను...అతనికి సహకరిస్తూ ఆమె....

ఆ దృశ్యాన్ని చూడటానికి ఆకాశంలో తారాచంద్రులు భూమిపై నది, సముద్రాలు పోటీపడ్డాయి.

పావుగంట తర్వాత అలసిన అతను నగ్నంగా ఉన్న ఆమె గుండెలపై తల వాల్చు కొన్నాడు తృప్తిగా. పక్కనున్న చీరను తీసి అతని చెమటను తుడిచింది లాలనగా.

"థ్యాంక్స్" అన్నాడు. తనకన్నివిధాలా సహకరించి సంతోషపరచినందుకు. తనె ప్పుడూ చెప్పే మాట అది.

"సేమ్ టు యూ" అతనెందుకలా అన్నాడో అర్థమై కొంటెగా నవ్వుతూ అంది. తనను సంతోషపరిచినందుకు అన్నట్లు.

"అమ్మ దొంగా!" అంటూ తలెత్తి తలతో ఆమె తలపై చిన్నగా కొడుతూ "మాటలు నేర్చావ్" అన్నాడు.

"నీ సహచర్యమే ప్రభూ" అంది.

"నాకు ఓ విషయం చాలా కాలంగా అర్థమవడం లేదు. నువ్వు ఏమైనా సమాధానం చెప్పగలవా?" ఆమె కళ్ళల్లోకి సూటిగా చూస్తూ అడిగాడు.

"ఏంటది? అడుగు!"

"నువ్వు కనీసం ఓ బిందెడు నీళ్ళు మోయలేని దానివి తొంభై కేజీల బరువు నెలా మోస్తున్నావ్ అని?" అన్నాడు కొంటెగా.

ఆ మాట అతనెందుకన్నాడో అర్థమై తనపై

**సైకత వేదిక కథ**
**(23వ పేజీ తరువాయి)**

నున్న అతన్ని పక్కకు తోసేస్తూ "ఛీ పాడు" అంది.

"అబ్బా! అంత తేలిగ్గా వదిలేయడానికా! ఇంత దూరమొచ్చింది?" అంటూ మరోసారి ఆమెను అల్లుకుపోయాడు.

గంట తర్వాత అతను చెప్పాడు "బహుశా మనం కలుసుకోవడం...ఐ మీన్ ఈ సైకత వేదిక దగ్గర కలుసుకోవడం ఇదే చివరిసారి..."

"అదేం మాట! మనకు అచ్చి వచ్చిన సైకత వేదికను వదిలేయడమా! కనీసం మనం తొలిసారి ఇక్కడ కలుకుకొన్న రోజునే ప్రతి ఏడాదీ ఇక్కడే కలవాలి మనం" చెప్పిందామె.

ఆమె సెంటిమెంట్‌ను అర్థం చేసుకొన్న అతను ఆమె చేతిలో చేయి వేసి "ఐయామ్ సారీ! నువ్వు చెప్పింది నిజమే! మనం ఇక్కడ తొలిసారి కలుసుకున్న రోజునే ప్రతి ఏడాది ఇక్కడే కలుద్దాం! ఓ.కే?" అన్నాడు. ఆమె చిన్నగా తలాడించింది.

మరో పావుగంట తర్వాత ఆమె తన ఇంటికి అతను మరో దిక్కుకి వెళ్ళిపోయారు.

సైకత వేదిక తారాచంద్రులు, నదీసముద్రాలు వాళ్ళిద్దర్నీ ఇక సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే చూడాలన్న బాధతో నిట్టూర్చాయి.

❊ ❊ ❊

శోభనం గది.

మల్లెపూలతో మంచి గంధంతో అగరొత్తుల వాసనతో మత్తెక్కిస్తోంది. తెల్లచీరలో దేవ కన్యలా మెరిసిపోతోంది ప్రభ. ముస్తాబు పూర్త య్యింది. పాలగ్లాసు తీసుకొని శోభనం గదివైపు అడుగువేయబోయింది.

"ఇక నుంచి రాత్రిళ్ళు మా పాలల్లో నిద్రమాత్రలు కలిపే బాధ తప్పింది కదే నీకు!" అడిగింది అమ్మమ్మ. అదిరిపడి అమ్మమ్మవైపు చూసింది ప్రభ. ప్రక్కనే తాతయ్య కూడా ఉండడంతో భయం వేసింది.

"భయపడకమ్మా! మాకంతా తెలుసు" లాలనగా తల నిమురుతూ చెప్పాడు గోపాలం.

"అవునే పిల్లా! మాకంతా తెలుసు. మొదటి రోజే ఈ విషయం కనిపెట్టాం. అందుకే నువ్వి చ్చిన పాలను తాగకుండా, నువ్వు చూడకుండా పార బోసేవాళ్ళం. అధిక ఆషాఢ మాసం రావ డం వల్ల నిన్ను, చంద్రాన్ని వేరుగా ఉంచాం. భార్యా భర్తలైన మిమ్మల్ని వేరుచేయడం మా తప్పు కాదే! తాతల్నాటి సాంప్రదాయం" మనవ రాల్ని దగ్గరకు తీసుకొంటూ చెప్పింది రాధమ్మ.

"అవునమ్మా! కొత్తగా పెళ్ళయిన వాళ్ళని ఆషాఢం పేరుతో విడదీస్తే వాళ్ళెంత విరహ వేదన అనుభవిస్తారో నాకు తెలుసు. ఎందు కంటే నేన ఈ బాధను అనుభవించాను. మీ అమ్మమ్మను నేను దొంగతనంగా కలుసుకునే వాడిని. అన్నట్లు మీ సైకతవేదిక కథ కూడా మాకు తెలుసు తల్లీ!" అని తాతగారనడంతో ఆ దంపతులు చూపిస్తున్న అనురాగానికి దుఃఖం వెల్లువలా వచ్చింది.

"ఛ!ఛ! తప్పు. ఈ వేళప్పుడు కన్నీరు పెట్ట కూడదు. వెళ్ళిరా తల్లీ! నీకోసం చంద్రం ఎదురు చూస్తున్నాడు" చెప్పాడు గోపాలం.

అప్పుడే అక్కడకు వచ్చిన చంద్రం "మీకె లాగూ మా సైకతవేదిక కథ తెలిసి పోయింది కాబట్టి ఈ ఇరుకు గదుల మధ్య కన్నా ఆ సముద్రం తీరంలో చల్లగాలిలో పండు వెన్నెల్లో ఆ సైకత వేదిక మాకు మల్లెల పానుపు. మేము అక్కడికే వెళ్తాం మన్నించండి" అంటూ ప్రభ చేయి పట్టుకొని ఒక్క పరుగులో వీధిలోకి అడుగు పెట్టాడు.

రాధమ్మ, గోపాలం ముసిముసిగా నవ్వుకొన్నారు.

అక్కడ...

పసుపుబట్టల్లో వస్తున్న చంద్రం ప్రభలను చూసిన తారాచంద్రులు, నదిని కలుపుకొన్న సముద్రానికి చెప్పడంతో గాలిని తోడు చేసు కొని ఆనందంగా అలలు విసురుతూ ఉవ్వెత్తున ఎగరసాగింది సముద్రం. సైకతవేదిక తన జన్మ ధన్యమైంది అనుకొంది ఆనందంగా. ❊

చదవండి! చదివించండి!!

ఆటవిడుపు

పిల్లల సచిత్ర మాస పత్రిక

ఏప్రిల్ 2005 సంచిక

విజ్ఞాన వినోదాల విపంచిక

